# సంఖ్యా కాండము 5వ అధ్యాయము

## అపవిత్రుడైన ప్రతివానిని వెలివేయవలెను. వారు అపరాధనష్టమునిచ్చుకొనవలెను

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. 2 – ప్రతి కుష్ఠరోగిని, స్రావముగల ప్రతివానిని, శవము ముట్టుటవలన
అపవిత్రుడైన ప్రతివానిని, పాళెములో నుండి వెలివేయవలెనని ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించుము. 3 నేను నివసించుచుండు వారి
పాళెమును వారు అపవిత్రపరచకుండునట్లు మగవానినేమి ఆడుదానినేమి అందరిని పంపివేయవలెను; వారిని ఆ పాళెము వెలుపలికి వెళ్ల
గొట్టవలెను. 4 ఇశ్రాయేలీయులు ఆలాగు చేసిరి; పాళెము వెలుపలికి అట్టివారిని వెళ్లగొట్టిరి. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఇశ్రా
యేలీయులు చేసిరి. 5 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు ఇశ్రాయేలీయులతో 6 –పురుషుడుగాని స్త్రీగాని
యెహోవామీద తిరుగబడి మనుష్యులు చేయు పాపములలో దేనినైనను చేసి అపరాధులగునప్పుడు 7 వారు తాము చేసిన పాపమును
ఒప్పుకొనవలెను. మరియు వారు తమ అపరాధమువలని నష్టమును సరిగా నిచ్చుకొని దానిలో అయిదవవంతు దానితో కలిపి యెవనికి
విరోధముగా ఆ అపరాధము చేసిరో వానికిచ్చుకొనవలెను. 8 ఆ అపరాధనష్టమును తీసికొనుటకు ఆ మనుష్యునికి రక్తసంబంధి లేని
యెడల యెహోవాకు చెల్లింపవలసిన అపరాధ నష్టమును యాజకుడు దాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకై అర్పించిన ప్రాయ
శ్చిత్తార్థమైన పొట్టేలును యాజకునివగును. 9 ఇశ్రాయేలీయులు యాజకునికి తెచ్చు ప్రతిష్ఠితమైన వాటన్నిటిలో ప్రతిష్ఠింపబడిన ప్రతి
వస్తువు యాజకునివగును.ఎవడైనను ప్రతిష్ఠించినవి అతనివగును. 10 ఎవడైననుయాజకునికి ఏమైనను ఇచ్చినయెడల అది అతనిదగునని
చెప్పుము.

**Numbers 5**: ***The unclean to be removed out of the camp, Restitution to be made for trespasses.*** 5:1 And the LORD spake unto Moses, saying, 5:2 Command the children of Israel, that they put out of the camp
every leper, and every one that hath an issue, and whosoever is defiled by the dead: 5:3 Both male and female shall ye put out,
without the camp shall ye put them; that they defile not their camps, in the midst whereof I dwell. 5:4 And the children of Israel
did so, and put them out without the camp: as the LORD spake unto Moses, so did the children of Israel. 5:5 And the LORD
spake unto Moses, saying, 5:6 Speak unto the children of Israel, When a man or woman shall commit any sin that men commit,
to do a trespass against the LORD, and that person be guilty; 5:7 Then they shall confess their sin which they have done: and he
shall recompense his trespass with the principal thereof, and add unto it the fifth *part* thereof, and give *it* unto *him* against whom
he hath trespassed. 5:8 But if the man have no kinsman to recompense the trespass unto, let the trespass be recompensed unto the
LORD, *even* to the priest; beside the ram of the atonement, whereby an atonement shall be made for him. 5:9 And every offering
of all the holy things of the children of Israel, which they bring unto the priest, shall be his. 5:10 And every man's hallowed
things shall be his: whatsoever any man giveth the priest, it shall be his.

## ద్రోహ కార్యములు

11యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము 12 ఒకని భార్య త్రోవతప్పి వానికి
ద్రోహము చేసినయెడల, అనగా వేరొకడు ఆమెతో వీర్యస్ఖలనముగా శయనించిన యెడల 13 ఆమె భర్తకు ఆ సంగతి తెలియబడక వాని
కన్నులకు మరుగైఉండి ఆమె అపవిత్రపరచబడిన దనుటకు సాక్ష్యము లేకపోయినను, ఆమె పట్టుపడకపోయినను, 14 వాని మనస్సులో
రోషము పుట్టి అపవిత్రపరచబడిన తన భార్యమీద కోపపడిన యెడల, లేక వాని మనస్సులో రోషముపుట్టి అపవి&రతపరచబడని
తన భార్యమీద కోపపబడిన యెడల, 15 ఆ పురుషుడుయాజకునియొద&దకు తన భార్యను తీసికొనవచ్చి, ఆమె విషయము తూమెడు
యవలపిండిలో పదియవవంతును తేవలెను. వాడు దానిమీద తైలము పోయకూడదు దానిమీద సాంబ్రాణి వేయకూడదు; ఏలయనగా
అది రోషవిషయమైన నైవేద్యము, అనగా దోషమును జ్ఞాపకము చేయుటకై జ్ఞాపకార్థమైన నైవేద్యము. 16 అప్పుడు యాజకుడు ఆమెను
దగ్గరకు తీసికొనివచ్చి యెహోవా సన్నిధిని ఆమెను నిలువబెట్టవలెను. 17 తరువాత యాజకుడు మట్టికుండతో పరిశుద్ధమైన నీళ్లు తీసి
కొనవలెను, మరియు యాజకుడు మందిరములో నేలనున్న ధూళి కొంచెము తీసికొని ఆ నీళ్లలో వేయవలెను. 18 తరువాత యాజకుడు
యెహోవా సన్నిధిని ఆ స్త్రీని నిలువబెట్టి, ఆ స్త్రీ తల ముసుకును తీసి,రోషవిషయమైన నైవేద్యమును, అనగాఆ జ్ఞాపకార్థమైన నైవేద్యమును
ఆమె చేతులలో ఉంచవలెను. శాపము పొందించు చేదునీళ్లు యాజకునిచేతిలో ఉండవలెను. 19 అప్పుడు యాజకుడు ఆ స్త్రీచేత
ప్రమాణము చేయించి ఆమెతో చెప్పవలసినదేమనగా – ఏ పురుషుడు నీతో శయనింపనియెడలను, నీవు నీ భర్తకు అధీనురాలవైనప్పుడు
నీవు తప్పిపోయి అపవిత్రమైన కార్యము చేయక పోయినయెడలను, శాపము కలుగజేయు ఈ చేదునీళ్లనుండి నిర్దోషివకమ్ము. 20 నీవు నీ

భర్తకు అధీనురాలవైనప్పుడు నీవు త్రోవతప్పి అపవిత్రపరచబడినయెడల, అనగా నీ భర్తకు మారుగా వేరొక పురుషుడు నీతో కూటమి
చేసినయెడల 21 యెహోవా నీ నడుము పడునట్లును నీ కడుపు ఉబ్బునట్లును చేయుట వలన యెహోవానీ జనులమధ్యను నిన్ను శపథ
మునకును ప్రమాణమునకును అస్పదముగా చేయుగాక. 22 శాపము కలుగజేయు ఈ నీళ్లు నీ కడుపు ఉబ్బునట్లును నీ నడుము
పడునట్లును చేయుటకు నీ కడుపులోనికి పోవునని చెప్పి యాజకుడు ఆ స్త్రీచేత శపథప్రమాణము చేయించిన తరువాత ఆ స్త్రీ – ఆమేన్
అని చెప్పవలెను. 23 తరువాత యాజకుడు పత్రము మీద ఆ శపథములను వ్రాసి ఆ చేదు నీళ్లతో వాటిని తుడిచి 24 శాపము కలుగ
జేయు ఆ చేదునీళ్లను ఆ స్త్రీకి త్రాగింపవలెను. శాపము కలుగజేయు ఆ నీళ్లు ఆమెలోనికి చేదు పుట్టించును. 25 మరియు యాజకుడు
ఆ స్త్రీ చేతినుండి దోషవిషయమైన ఆ నైవేద్యమును తీసికొని యెహోవా సన్నిధిని ఆ నైవేద్యమును అల్లాడించి బలిపీఠమునొద్దకు దాని
తేవలెను. 26 తరువాత యాజకుడు దానికి జ్ఞాపకార్థమైనదిగా ఆ నైవేద్యములో నుండి పిడికెడు తీసి బలిపీఠము మీద దాని దహించి
27 ఆ నీళ్లు ఆ స్త్రీకి త్రాగింపవలెను. అతడు ఆమెకు ఆ నీళ్లు త్రాగించిన తరువాత జరుగునదేదనగా, ఆమె అపవిత్రపరపబడి తన
భర్తకు ద్రోహము చేసినయెడల, శాపము కలుగజేయు ఆ నీళ్లు చేదై ఆమెలోనికి చేరిన తరువాత ఆమె కడుపు ఉబ్బును ఆమె నడుముపడి
పోవును. ఆ స్త్రీ తన జనులమధ్య శాపమున కాస్పదముగా నుండును. 28 ఆ స్త్రీ అపవిత్ర పరపబడక పవిత్రురాలై యుండినయెడల,
ఆమె నిర్దోషియై గర్భవతియగునని చెప్పుము. 29 రోషము విషయయమైన విధియిదే. ఏ స్త్రీయైనను తన భర్త అధీనములో నున్నప్పుడు
త్రోవ తప్పి అపవిత్రపడిన యెడలనేమి,30 లేకవానికి రోషము పుట్టి తన భార్యమీద కోపపడినయెడలనేమి, వాడు యెహోవా సన్నిధిని
ఆ స్త్రీని నిలువబెట్టినప్పుడు యాజకుడు ఆమె యెడల సమస్తము విధిచొప్పున చేయవలెను. 31 అప్పుడు ఆ పురుషుడు నిర్దోషియగును,
ఆ స్త్రీ తాను చేసిన దోషమును భరింపవలెను.

***The trial of jealousy.*** 5:11 And the LORD spake unto Moses, saying, 5:12 Speak unto the children of Israel, and say unto
them, If any man's wife go aside, and commit a trespass against him, 5:13 And a man lie with her carnally, and it be hid from the
eyes of her husband, and be kept close, and she be defiled, and *there be* no witness against her, neither she be taken *with the
manner;* 5:14 And the spirit of jealousy come upon him, and he be jealous of his wife, and she be defiled: or if the spirit of
jealousy come upon him, and he be jealous of his wife, and she be not defiled: 5:15 Then shall the man bring his wife unto the
priest, and he shall bring her offering for her, the tenth *part* of an ephah of barley meal; he shall pour no oil upon it, nor put
frankincense thereon; for it *is* an offering of jealousy, an offering of memorial, bringing iniquity to remembrance. 5:16 And the
priest shall bring her near, and set her before the LORD: 5:17 And the priest shall take holy water in an earthen vessel; and of the
dust that is in the floor of the tabernacle the priest shall take, and put *it* into the water: 5:18 And the priest shall set the woman
before the LORD, and uncover the woman's head, and put the offering of memorial in her hands, which *is* the jealousy offering:
and the priest shall have in his hand the bitter water that causeth the curse: 5:19 And the priest shall charge her by an oath, and
say unto the woman, If no man have lain with thee, and if thou hast not gone aside to uncleanness *with another* instead of thy
husband, be thou free from this bitter water that causeth the curse: 5:20 But if thou hast gone aside *to another* instead of thy
husband, and if thou be defiled, and some man have lain with thee beside thine husband: 5:21 Then the priest shall charge the
woman with an oath of cursing, and the priest shall say unto the woman, The LORD make thee a curse and an oath among thy
people, when the LORD doth make thy thigh to rot, and thy belly to swell; 5:22 And this water that causeth the curse shall go
into thy bowels, to make *thy* belly to swell, and *thy* thigh to rot: And the woman shall say, Amen, amen. 5:23 And the priest shall
write these curses in a book, and he shall blot *them* out with the bitter water: 5:24 And he shall cause the woman to drink the
bitter water that causeth the curse: and the water that causeth the curse shall enter into her, *and become* bitter. 5:25 Then the
priest shall take the jealousy offering out of the woman's hand, and shall wave the offering before the LORD, and offer it upon
the altar: 5:26 And the priest shall take an handful of the offering, *even* the memorial thereof, and burn *it* upon the altar, and
afterward shall cause the woman to drink the water. 5:27 And when he hath made her to drink the water, then it shall come to
pass, *that,* if she be defiled, and have done trespass against her husband, that the water that causeth the curse shall enter into her,
*and become* bitter, and her belly shall swell, and her thigh shall rot: and the woman shall be a curse among her people. 5:28 And
if the woman be not defiled, but be clean; then she shall be free, and shall conceive seed. 5:29 This *is* the law of jealousies, when
a wife goeth aside *to another* instead of her husband, and is defiled; 5:30 Or when the spirit of jealousy cometh upon him, and he
be jealous over his wife, and shall set the woman before the LORD, and the priest shall execute upon her all this law. 5:31 Then
shall the man be guiltless from iniquity, and this woman shall bear her iniquity.